క్లుప్తంగా

గొర్రిపాటి పేరు కొనసాగించాలి



మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ చినరామునాయుడు

వేపాడ: స్వాతంత్ర్య సమరయోధుడు గొర్రిపాటి బుచ్చి అప్పారావు సేవలను గుర్తించి గత ప్రభుత్వం తాటిపూడి జలాశయానికి ఆయన పేరును పెట్టిందని, కూటమి ప్రభుత్వం ఆయన్ని అవమానించేలా జలాశయానికి పేరు మార్చడం సరికాదని డీసీసీబీ మాజీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో గురు వారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జలాశయానికి గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. గొర్రిపాటి సేవలను గుర్తించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తాటిపూడి జలాశయానికి ఆయన పేరును పెట్టిందని గుర్తు చేశారు. ఆ పేరును తాటిపూడి జలాశయంగా మార్చుతూ కూటమి ప్రభుత్వం జీవో జారీ చేయడం సమంజసం కాదన్నారు. కూటమి ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వం పునరాలోచించి గొర్రిపాటి పేరును కొనసాగించాలని అన్నారు. నీలకంఠరాజపురం ఉపసర్పంచ్ పెదనాయుడు, నాయకులు వి.టి.పి.నాయుడు పాల్గొన్నారు.

వసతి గృహ సందర్శన



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి శ్రీనివాస్, ఎంపీ అప్పలనాయుడు

గంట్యాడ: స్థానిక బీసీ బాలుర వసతి గృహాన్ని ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గురువారం సందర్శించారు. హాస్టల్‌లో సదుపాయాలు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారి వెంట ఆర్డీఓ సూర్యకళ, తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీఓ భవాని, వార్డెన్ సీతారామశర్మ ఉన్నారు.

కేజీబీవీలో తనిఖీలు



విద్యార్థినులతో మాట్లాడుతున్న జడ్జి కనకలక్ష్మి

దత్తిరాజేరు: స్థానిక కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో గజపతినగరం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌కోర్టు జడ్జి బి.కనకలక్ష్మి గురువారం తనిఖీలు నిర్వహించారు. తరగతిగదులు, డార్మెటరీ, మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు.

కానిస్టేబుల్‌కు డీజీపీ డిస్క్ సిల్వర్ మెడల్



మంత్రి శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కానిస్టేబుల్ భానోజీరావు

చీపురుపల్లి: స్థానిక పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గరివిడి మండలం వెదుళ్లవలసకి చెందిన మన్నెపురి భానోజీరావుకు డీజీపీ డిస్క్ సిల్వర్ మెడల్ అవార్డు దక్కింది. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో కలెక్టర్, ఎస్పీల సమక్షంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డుఅందుకున్నారు. అధికకేసులఛేదనలో చూపిన ప్రతిభకు అప్రిషియేషన్ అవార్డు దక్కిందని ఎస్ఐ కిరణ్‌కుమార్‌నాయుడు తెలిపారు.

నేడు ఇసుక వేలం

గుర్ల: స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం ఇసుక వేలం పాట నిర్వహించనున్నట్లు ఎస్ఐ భాస్కరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ కేసుల్లో సీజ్ చేసిన 93 టన్నుల ఇసుకను తహసీల్దార్ ఆధ్వర్యంలో వేలం వేయనున్నామని, ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

తీర్పును పునః సమీక్షించాలి

చీపురుపల్లిరూరల్(గరివిడి): ఎస్సీ వర్గీకరణ తీర్పును పునః సమీక్షించాలని గరివిడి మండల మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఎస్సీ, ఎస్టీల వర్గీకరణపై రాష్ట్రాల కు అధికారాన్ని కట్టబెట్టడం చూస్తుంటే, కార్యనిర్వాహక వ్యవస్థలో తలదూర్చుతున్నట్లు ఉందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. లక్ష్మణ, అక్కివరపు రాజు, రమణ, రాము, రాంబాబు, రామారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ

వేపాడ: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో మాలమహానాడు మండల శాఖ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలతో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఏపీ దళిత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి ఈశ్వరరావు, వేపాడ మాలమహానాడు అధ్యక్షుడు దేబార్కి కిరణ్ పాల్గొన్నారు.

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, వారిని స్మరించుకుంటూ..వారి అడుగుజాడల్లో నడుచుకుందామని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, గజపతినగరం, ఎస్.కోట కోర్టుల జడ్జిలు బి.కనకలక్ష్మి, ఎస్.వాణి, ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు, గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల్లో వాడవాడలా స్వాతంత్ర్య వేడుక లను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగుర వేశారు. కోర్టుల్లో జడ్జిలు, పోలీస్ స్టేషన్లలో సీఐలు, ఎస్ఐలు, పార్టీ కార్యాలయాల్లో ఆయా పార్టీల నాయకులు జెండాను ఆవి ష్కరించారు. స్వాతంత్ర్య వేడుకల నేపథ్యంలో ఇదివరకు పాఠశాలల్లో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్



మెరకముడిదాం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి



శృంగవరపుకోట: తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



చీపురుపల్లిరూరల్(గరివిడి): తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు



గజపతినగరం: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



లక్కవరపుకోట: జమ్మాదేవిపేట జ్యోతీరావుపూలే బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల పిరమిడ్ ప్రదర్శన

కోర్టుల్లో..



గజపతినగరం: జెండావిష్కరణ చేస్తున్న జడ్జి బి.కనకలక్ష్మి



కొత్తవలస : జెండా ఎగరవేస్తున్న జడ్జి విజయచంద్ర



శృంగవరపుకోట: ఎస్.కోటలో జెండా ఎగురవేస్తున్న న్యాయమూర్తి ఎస్.వాణి,

మండల పరిషత్ కార్యాలయాల్లో...



బొండపల్లి: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



లక్కవరపుకోట: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు



గజపతినగరం రూరల్: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక, జెడ్పీటీసీ తవుడు



కొత్తవలస: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ గోపమ్మ, జెడ్పీటీసీ శ్రీదేవి



చీపురుపల్లి రూరల్(గరివిడి): జెండా వందనం చేస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి



జామి: జెండా ఎగురు వేస్తున్న ఎంపీపీ అరుణ



వేపాడ: త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు



దత్తిరాజేరు: మాట్లాడుతున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు

తహసీల్దార్ కార్యాలయాల్లో...



కొత్తవలస: జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ నీలకంఠరావు



గంట్యాడ: జెండాకు సెల్యూట్ చేస్తున్న జెడ్పీటీసీ నరసింహమూర్తి, తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి



గుర్ల: జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎంపీపీ ప్రమీల



జామి: జెండా వందనం చేస్తున్న జెడ్పీటీసీ సరయు, తదితరులు



వేపాడ: జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ సన్యాసినాయుడు, రెవెన్యూ సిబ్బంది

పోలీస్ కార్యాలయాల్లో..



గజపతినగరం: జెండా ఆవిష్కరణ చేస్తున్న సీఐ జి.ఏ.వి.రమణ



కొత్తవలస: జెండాకు సెల్యూట్ చేస్తున్న సీఐ షణ్ముఖరావు, పోలీసులు



గజపతినగరం: అగ్నిమాపక శాఖ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్ఎఫ్ఓ రవిప్రసాద్, సిబ్బంది

పంచాయతీల్లో..



బొండపల్లి: నెలివాడలో గ్రీన్ అంబాసిడర్లను సత్కరిస్తున్న సర్పంచ్ కీర్తి



లక్కవరపుకోట: మల్లివీడులో పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న సర్పంచ్ ఆదిరెడ్డి అర్జున, తదితరులు



గజపతినగరం: గజపతినగరంలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న సర్పంచ్ కొండమ్మ, నాయకులు

విద్యాలయాల్లో..



బొండపల్లి: గొట్లాం గాయత్రీ టెక్నో స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో వివిధ వేషధారణల్లో విద్యార్థులు



చీపురుపల్లి: పెదనడిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శన



చీపురుపల్లి రూరల్(గరివిడి): అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జెండా ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ జాషువా జయప్రసాద్



చీపురుపల్లి రూరల్(గరివిడి): వెటర్నరీ కళాశాలలో జెండా ఆవిష్కరణ చేస్తున్న డీన్ మక్కేన శ్రీను



వేపాడ: భరతమాత, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విక్టరీ స్కూల్ విద్యార్థులు



శృంగవరపుకోట: ఎస్.కోటలో 100 అడుగుల జెండాతో ర్యాలీ చేస్తున్న ఎం.కె.ఎన్.స్కూల్ విద్యార్థులు



గజపతినగరం: పురిటిపెంట బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఎంఈఓ విమలమ్మ



కొత్తవలస: స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థులు